TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 16 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . ఆదివారం 30 నవంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

# 2,850 కుటుంబాలకు లబ్ధి

## ఒక్కో కుటుంబానికి రూ.18 లక్షలు జమ



**హైదరాబాద్, నవంబర్ 29 (నిజాయితీ) :** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్ని ఒక్కోటిగా తొలగిపోతున్నాయి. దీనిలో భాగంగానే తాజాగా ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు రూ.18 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో కుటుంబానికి గతంలో రూ.6 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.18 లక్షలకు పెంచారు. దీనికి సీఎం ఆమోదం తెలిపారు. త్వరలోనే ఈ పరిహారం బాధితుల ఖాతాల్లో జమ కానుంది. అలానే ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీ లిస్టులో చేర్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం
- ఒక్కో కుటుంబానికి రూ.18 లక్షలు

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులకు లైన్ క్లియర్ అయ్యింది. ఇప్పుడు ప్రాజెక్ట్‌లో భాగంగా ఉదండాపూర్ రిజర్వాయర్ పరిహారం సమస్య కూడా పరిష్కారం అయ్యింది. పరిహారం విషయానికి వస్తే.. గత కొన్ని సంవత్సరాలుగా నిర్వాసితులు ఈ పరిహారం అంశంపై ఆందోళన చేస్తు న్నారు. దీంతో దిగి వచ్చిన ప్రభుత్వం గతంలో ప్రకటిం చిన రూ.6 లక్షలు కాకుండా.. ఒక్కో కుటుంబానికి రూ.18 లక్షల భారీ పరిహారం ఇవ్వడానికి ముందుకు వచ్చింది. త్వరలోనే ఈ మొత్తం నిర్వాసితుల ఖాతాలో జమ కానుంది. ఈక్రమంలో ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు.. ఒక్కో కుటుంబానికి రూ.18 లక్షల చొప్పున మొత్తం 2, 850 కుటుంబాలకు గాను.. రూ.146 కోట్ల మేర పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2,850 కుటుంబాల్లో ఉమ్మడి కుటుంబాలు 1,846.. సింగిల్ ఫ్యామిలీస్ 1,004 ఉన్నాయి. అయితే అందరికి 18 లక్షల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పరిహారం పెంపు కోసం నిర్వాసితులు ఏళ్ల తరబడి ఆందోళన చేశారు. ప్రారంభంలో వీరికి రూ.6 లక్షలు మాత్రమే పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

అయితే దీనిపై నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలేపల్లి నిర్వాసితుల విషయంలో వారికి ఎకరాకు రూ.12.50 లక్షల పరిహారం ఇచ్చి.. తమకేమో రూ.6.5 లక్షలే ఇవ్వడం ఏంటి అంటూ.. ఉదండాపూర్ నిర్వాసితులు ఆందోళనకు దిగారు. దీంతో ప్రభుత్వం పరిహారం పెంపుకు ఆమోదం తెలిపింది. ఉమ్మడి కుటుంబాలకు గతంలో పదహారున్నర లక్షల రూపాయలు ఇస్తామని చెప్పింది. ఇప్పుడు ఆమొత్తాన్ని రూ.18 లక్షలకు పెంచింది. అలానే సింగిల్ ఫ్యామిలీస్‌కు కూడా రూ.6లక్షల నుంచి రూ.18 లక్షలకు పెంచారు. ఈ పరిహారం చెల్లింపుకు సంబంధించిన ఫైల్ మీద సీఎం సంతకం చేశారని సమాచారం. త్వరలోనే బాధితుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారు.

ఇదిలా ఉంటే క్రితం సంవత్సరం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) అప్రైజల్ లిస్టు నుంచి తప్పించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో రాష్ట్ర ఉన్నతాధికారులు కొన్ని రోజుల క్రితం సీడబ్ల్యూసీ చైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. ప్రాజెక్ట్‌ను అప్రైజల్ లిస్ట్ నుంచి తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. తిరిగి లిస్ట్‌లో చేర్చాలని కోరారు. అతుల్ జైన్ దీనిపై సానుకూలంగా స్పందించారు. త్వరలోనే దీనిపై రివ్యూ చేస్తామని అతుల్ జైన్.. అధికారులకు వెల్లడించినట్లు తెలిసింది.

### తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది

# కేసీఆర్ కుటుంబమే

## మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబర్ 29 (నిజాయితీ) :** బీఆర్ఎస్ హయంలో నమోదైన కేసు విచారణ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. కరోనా ట్రీట్మెంట్ ను ఆరోగ్య శ్రీ లో చేర్చాలన్నందుకు బీఆర్ఎస్ హయంలో తమ మీద కేసు నమోదైందని వివరించారు. ఇందిరా పార్క్ వద్ద శాంతియుత దీక్ష చేసినందుకు బీఆర్ఎస్ హయంలో తమ మీద కుట్ర పూరితంగా కేసు పెట్టారని అన్నారు. కరోనా టైంలో సామాన్య ప్రజల ఖరీదైన ట్రీట్‌మెంట్ చేసుకోలేరని ఆరోగ్య శ్రీ లో చేర్చాలన్నామని.. పేద ప్రజల ప్రాణాల కోసమే ఇందిరాపార్క్ దగ్గర నిరహార దీక్ష చేసామని గుర్తు చేశారు. తాము చేసింది న్యాయ మైన పోరాటం అని.. రాజకీయాల కోసం చేసిన దీక్ష కాదని స్పష్టం చేశారు. తమ తరపున న్యాయవాదులు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, నరేందర్ కుర్మ, ఎస్-ఎస్ రావు వాదనలు వినిపిం చారని తదుపరి విచారణను డిసెంబర్ 18 కు కోర్టు వాయిదా వేసిందని తెలిపారు. కోర్టుల మీద నమ్మకం ఉంది, విచారణకు పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశా రు. ప్రజల పక్షాన ఉన్నామని, తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని తెలిపారు.




అలాగే.. బీఆర్ఎస్ దీక్షా దివాస్ ను ఉద్దేశించి మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. "బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసే వాళ్లు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదు.. అందుకే ఒక్క రోజుకి అప్పుడు దీక్షా దివస్ ను పరిమితం చేశారు. అధికారం పోయిన తర్వాత పది రోజులపాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడాల్సిన అవసరం ఏంటి ? ప్రజలను మోసగించేందుకు, అధికార పార్టీ నిర్మించేందుకు పది రోజులపాటు దీక్షా దివస్ నిర్వహిస్తారట.. ఇప్పుడు పది రోజులు డబ్బా కొట్టుకునేందుకు రెడీ అయ్యారు. ప్రజలకు పదేండ్లలో చేసిన అభివృద్ధి ఏంటో దీక్షా దివాస్ లో చెప్పాలి. రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఎంతో చేసింది. విజయాలను ప్రజలకు వివరించేందుకు మేము 10 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. మా విజయోత్సవాలను అడ్డుకునే కుట్రతోనే దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. " తెలంగాణ ఆకాంక్ష దశాబ్దాల నుండి ఉంది. కేసీఆర్ దీక్ష గుట్టు నిమ్మరసానికి ఎరుక. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ది పొందింది కేసీఆర్ కుటుంబమే. బీఆర్ఎస్ దగ్గర అధికారం మాత్రమే లేదు. కోట్లాది రూపాయలు ఉన్నాయి. దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కార్యక్రమాలైనా చేస్తారు. మేం చెప్పినట్టే రాష్ట్ర ప్రజలు వినాలి అనేలా బీఆర్ఎస్ నాయకులు ప్రవ ర్తిస్తున్నారు. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటాం. లేకపోతే బయటకే రావొద్దని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరు" అని మంత్రి సీతక్క తెలిపారు.

# మేడ్చల్‌లో ఘోర అగ్ని ప్రమాదం



**మేడ్చల్, నవంబర్ 29 (నిజాయితీ) :** మేడ్చల్ జిల్లా పరిధిలో శుక్రవారం ఉదయం ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక పరిశ్రమ ప్రాంతంలోని ఒక గోదామ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి భారీ ఆస్తినష్టం జరిగింది. అగ్ని తీవ్రంగా వ్యాపించడంతో గోదామ్‌లో ఉన్న సరుకు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో ఎవరికీ ప్రాణాపాయం జరగకపోవడం ఊరటనిచ్చింది. అయితే నష్టపరచబడిన ఆస్తి విలువ లక్షల్లో ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏకగ్రీవంగా తమ లీడర్‌ను ఎత్తుకున్న తాళ్లపల్లి గ్రామం

## సర్పంచ్‌గా పులిపాటి శ్రీనివాస్ పద్మశాలి



**నాగర్‌కర్నూల్, నవంబర్ 29 (నిజాయితీ) :** ముగ్గురు పిల్లల నిబందన కారణంగా మూడు దశాబ్దాల పాటు ఏలాంటి పదవి అందుకోవడానికి వీలు పడక పోయినా గ్రామానికి సేవచేయడం విస్మరించకుండా అలుపెరుగని మహితాత్ముడుగా నెట్టుకొచ్చిన పులిపాటి శ్రీనివాసులు పద్మశాలికి ఈ రోజు ఒక మహత్తర అవకాశం లభించింది. రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న ముగ్గురు పిల్లల నిబంధన తొలగింపు ఒకెత్తయితే, దశాబ్దాల సామాజిక సేవకున్ని గ్రామం మొత్తం ఒక్కటయ్యి కగ్రీవంగా ఎత్తుకోవడం మరొక ఎత్తయ్యింది. నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలం తాళ్లపల్లి గ్రామం అత్యంత నందోత్సాహంతో ఏ విధమైన రాజకీయ వైశమ్యాలకు తావీకుండా ఒక నిస్వార్థ నాయకున్ని తమ లీడరుగా ఎన్నుకుంది. ఎందరో సర్పంచులకు వెన్నంటి ఉండి నడిపించిన పులిపాటి శ్రీనివాస్ గ్రామాన్ని ఎంతో చక్కగా తీర్చి దిద్దుతాడనే ఆశాభావంతో గ్రామం మొత్తం సంతోషంతో ఉవ్విళ్లూరుతున్నది. సర్పంచిగా కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఏకగ్రీవంగా సీనియర్ నాయకులు పులిపాటి శ్రీనివాస్‌ను ఎన్నుకోవడం జరిగింది.

# జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి




## సత్కరించి అభినందించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, నవంబర్ 29 (నిజాయితీ) :** ఎలక్ట్రిక్ ఛార్జింగ్ విధానం, సోలార్ సిస్టమ్ ద్వారా నడిచే విధానం, కాలుతో నడిపే సాధారణ పద్ధతి ఇలా మూడు విధాలుగా నడిపే విధంగా వినూత్న మైన సైకిల్‌ను ఆవిష్కరించి జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా అవార్డు అందుకొని రాష్ట్రా నికి, జిల్లాకు గౌరవం తీసుకువచ్చిన జి.ఎస్.సి. బాయ్స్ హాస్టల్, బల్మూర్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి గగన్ చంద్రను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేటులో ఘనంగా సత్కరించి అభినందిం చారు. గగన్ చంద్ర రూపొందించిన ట్రైమోడ్ సైకిల్‌ను కలెక్టరేటు ప్రాంగణంలో నడిపి చూ సిన అధికారులు ఎంతగానో మెచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌సిడిఓ కె. ఉమాపతి, ఏఎస్‌డబ్ల్యూఓ పండు, హెచ్‌డబ్ల్యూఓ కృష్ణయ్య, విద్యార్థి తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కూకట్‌పల్లిలో ప్రమాదం.. మున్సిపల్ వర్కర్ మృతి



**హైదరాబాద్, నవంబర్ 29 (నిజాయితీ) :** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ లో శనివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సంతోష్ కుమార్ ఈశ్వర్ అనే మున్సిపల్ కార్మికుడు మరణించాడు. కూకట్‌పల్లి-మియాపూర్ రోడ్డులోని పిల్లర్ నంబర్ 751 సమీపంలో, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతి చెందిన వ్యక్తి 44 ఏళ్ల సంతోష్ కుమార్ ఈశ్వర్. ఇతను మెట్రో రైల్వే అధికారులు కాంట్రాక్ట్ కింద నియమించిన ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ డ్రైవర్/కార్మికుడు. సంతోష్ రోడ్డు పక్కన/రోడ్డు మధ్యలో ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్నాడు. అదే సమయంలో, మియాపూర్ వైపు అతివేగంగా దూసుకొచ్చిన ఒక కారు అదుపుతప్పి వాటర్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. కారు, వాటర్ ట్యాంక్ మధ్యలో చిక్కుకున్న సంతోష్ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్: స్థానికుల ఆరోపణల మేరకు, కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డిండి చింతపల్లిలో బిజెపి నామినేషన్

**వంగూరు, నవంబర్ 29 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికలల్లో డిండి చింతపల్లి గ్రామ భారతయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మర్రిబాయి లక్ష్మయ్య ఈ రోజు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ నాయకులు కాంపల్లి మల్లయ్య, కాంపల్లి సైదులు, బీజేపీ సోషల్ మీడియా గ్రామ ఇంచార్జి కాంపల్లి రవి, సందీప్, సాయి బాబు. లక్ష్మయ్య గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కావాలంటే కేంద్రం నుండి బీజేపీ నిధులు రావాలి అంటే కేంద్రం బీజేపీ తోటే సాధ్యం అని తెలిపారుగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికలలో లో డిండి చింతపల్లి గ్రామ భారతయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా మర్రిబాయి లక్ష్మయ్య గారు ఈ రోజు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ వెయ్యడం జరిగిందిఈ కార్యక్రమం లో



బీజేపీ పార్టీ నాయకులు కాంపల్లి మల్లయ్య, కాంపల్లి సైదులు, బీజేపీ సోషల్ మీడియా గ్రామ ఇంచార్జి కాంపల్లి రవి, సందీప్, సాయి బాబు. లక్ష్మయ్య గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కావాలంటే కేంద్రం నుండి బీజేపీ నిధులు రావాలి అంటే కేంద్రం బీజేపీ తోటే సాధ్యం అని తెలిపారుగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికలలో లో డిండి చింతపల్లి గ్రామ భారతయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా మర్రిబాయి లక్ష్మయ్య గారు ఈ రోజు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ వెయ్యడం జరిగిందిఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ నాయకులు కాంపల్లి మల్లయ్య, కాంపల్లి సైదులు, బీజేపీ సోషల్ మీడియా గ్రామ ఇంచార్జి కాంపల్లి రవి, సందీప్, సాయి బాబు. లక్ష్మయ్య గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కావాలంటే కేంద్రం నుండి బీజేపీ నిధులు రావాలి అంటే కేంద్రం బీజేపీ తోటే సాధ్యం అని తెలిపారు

# గద్వాల్ పోలీసుల దూకుడు

- వరుసగా ఫోక్సో కేసుల్లో కఠిన శిక్షలు
- ప్రాసిక్యూషన్ కమిటీ సమావేశంలో ఘన సన్మానాలు

**గద్వాల, నవంబర్ 29 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రాసిక్యూషన్ కమిటీ సమావేశంలో కేసులలో (కన్విక్షన్ రేటును) శిక్షా శాతం పెంచి, (అక్విటల్ రేటును) విముక్తి శాతంను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో చేపట్టిన చర్యలు విస్తృతంగా సమీక్షించడమైంది. ఈ సందర్భంగా హైకోర్టు, జిల్లా కోర్టుల్లో డ్యూటీలు నిర్వర్తిస్తూ కేసుల పురోగతికి మద్దతుగా నిలుస్తున్న ఎస్సైలు చంద్రశేఖర్, జిక్కిబాబులను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

ఇటీవలి పక్షం రోజుల క్రితం జిల్లాలో రెండు ఫోక్సో కేసుల్లో స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు వారు నిందితులకు వరుసగా కఠిన శిక్షలు విధించడం, గద్వాల్ పోలీసుల నిష్ఠ, నిబద్ధతను మరింత స్పష్టంగా ప్రతిబింబింపాచేసింది

కఠిన శిక్షలు విధించిన రెండు కేసులు:

1. కోదండాపూర్ పోలీస్ స్టేషన్ కేసు %-% ఫోక్సో నిందితుడికి



35 ఏళ్ల జైలు శిక్ష, రూ.50,000 జరిమానా, బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం.

2. శాంతినగర్ పోలీస్ స్టేషన్ కేసు – ఫోక్సో నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.40,000 జరిమానా.ఈ రెండు కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా దృఢంగా వ్యవహరించిన ఇన్వెస్టిగేషన్ బృందం అప్పటి డి.ఎస్పీ యాదగిరి, ప్రస్తుత డి.ఎస్పీ మొగిలయ్య, ఎస్ఐ మురళి, నాగశేఖర్ రెడ్డిలను మరియు సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసిన అదనపు ప్రజా పక్ష న్యాయవాదులు శ్రీనివాస్, విజయకుమార్, కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కిబాబు, ఏ.ఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, కానిస్టేబుల్ ప్రదీప్ సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించి సన్మానించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్, డి.ఎస్పీ మొగిలయ్య, ప్రజాపక్ష న్యాయ వాదులు వినోదాచారి, త్రిపాఠి, విజయ్ కుమార్, అలంపూర్, గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు కోదండాపూర్ ఎస్ఐ, డిసిఆర్బి ఐ.టి సెల్ ఎస్సై, కోర్టు డ్యూటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్థానాల్లో పోటీ చేయాలి

**- బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి**



**దేవరకద్ర, నవంబర్ 29 (నిజాయితి) :** స్థానికంగా జరుగుతున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మరియు మదనపురం మండలాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి , దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల నుండి భారతీయ జనతా పార్టీ తరఫునుండి పోటీ చేసి గెలవాలని నాయకులకు సూచించారు. ప్రతి బూతు నుండి 50 శాతం ఓట్లు రావట్టే విధంగా పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల అధ్యక్షుడు నరసింహ, పట్టణ అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, భరత్ భూషణ్, దాబా శ్రీనివాస్ రెడ్డి, మదనపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బెడ్లి రాజశేఖర్ ఎన్నికల ఇంచార్జ్ నవీన్ రెడ్డి,మాధవరెడ్డి, ఎన్నికల కమిటీల ఇన్చార్జిలు, భూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ మండల జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**- నలుగురు విద్యార్థులు ఏడాది సస్పెన్షన్**

**నాగర్‌కర్నూల్, నాగర్‌కర్నూల్ 29 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ ఘటన కలకలం సృష్టించింది. ఫస్ట్ ఇయర్ విద్యార్థిని పై సెకండ్ ఇయర్‌కు చెందిన నలుగురు విద్యార్థులు గోడకుర్చీ వేయించి ర్యాగింగ్‌కు పాల్పడ్డట్లు తెలిసింది. సుమారు 15 రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత విద్యార్థి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన క్రమశిక్షణ కమిటీ విద్యార్థులు హేమంత్ చారి, దీపక్ శర్మ, కిషన్, అలోగనిలను ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేసినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుంధతి తెలిపారు.



# సర్పంచ్ స్థానాలకు ఆశావాహుల తాకిడి.. ఒక్కో స్థానానికి ముగ్గురి నుండి ఐదుగురు పోటీ




**భీమదేవరపల్లి, నవంబర్ 29:** స్థానిక సమరం రోజురోజుకీ హీట్ ఎక్కుతుంది. రాజకీయ పార్టీల బీఫాములు అవసరం లేకున్నా ఒక్కో రాజకీయ పార్టీ నుంచి ఒక్కో గ్రామంలో ముగ్గురు నుంచి అయిదుగురు ఆశావాహులు సర్పంచ్ స్థానాలకు పోటీకి సిద్ధమవుతున్నారు. రాజకీయ పార్టీలు సమావేశమై ఏకగ్రీవంగా ఒక్కో పార్టీ నుంచి ఒక్కరే నిలబడాలని అభ్యర్థిస్తున్న ఆశావాహులు ససేమిరా అంటున్నారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో మొదటిసారిగా సర్పంచ్ స్థానం జనరల్‌కు కేటాయించారు. దీంతో ఓసీ వర్గానికి చెందిన కులస్తులు మొదటిసారి తమకు అవకాశం వచ్చిందని, సబ్బండ వర్గాలు తమను ఆశీర్వదించాలని విన్నవిస్తున్నారు. అయితే ఇందులో ప్రధానంగా బీసీలు పోటాపోటీగా బరిలోకి దిగుతున్నారు. గ్రామంలో అధినాయకత్వం సర్వే జరిపి ఎవరికి సీటు కేటాయించాలో తేల్చి చెప్పాలని ఆశావాహులు డిమాండ్ చేస్తున్నారు. ఎవరు పోటీలో ఉన్న తాము వెనుకడుగు వేసేది లేదని తేల్చి చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ముల్కనూర్ గ్రామం నుంచి ఓసి క్యాటగిరి నుంచి ఇద్దరు, బీసీ కేటగిరి నుంచి ముగ్గురు, ఎస్సీ క్యాటగిరి నుంచి ఇద్దరు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. వీరిని బుజ్జగించే ప్రయత్నం చేసిన వినకపోవడంతో ఈ పేచీ స్థానిక మంత్రి వద్దకు వెళ్ళింది. ఎవరు పోటీ బుజ్జగించే ప్రయత్నం చేసిన వినకపోవడంతో ఈ పేచీ స్థానిక మంత్రి వద్దకు వెళ్ళింది. ఎవరు పోటీ చేయాలో మీరే తేల్చుకోవాలని, తాను ఎవరిని విరమించుకోమని చెప్పనని ఆయన బదులిచ్చినట్లు తెలిసింది.నేడు నామినేషన్ స్వీకరణ చివరి రోజు కావడంతో గ్రామంలో స్థానిక సమరం మరింత వేడెక్కింది. నామినేషన్ల ఉపసంహరణ వరకు ఎవరెవరు స్థానిక సమరంలో ముందుంటారో.. ఎంతమంది ఉపసంహరించుకుంటారో వేచి చూడాల్సిందేహనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో మొదటిసారిగా సర్పంచ్ స్థానం జనరల్‌కు కేటాయించారు. దీంతో ఓసీ వర్గానికి చెందిన కులస్తులు మొదటిసారి తమకు అవకాశం వచ్చిందని, సబ్బండ వర్గాలు తమను ఆశీర్వదించాలని విన్నవిస్తున్నారు. అయితే ఇందులో ప్రధానంగా బీసీలు పోటాపోటీగా బరిలోకి దిగుతున్నారు. గ్రామంలో అధినాయకత్వం సర్వే జరిపి ఎవరికి సీటు కేటాయించాలో తేల్చి చెప్పాలని ఆశావాహులు డిమాండ్ చేస్తున్నారు. ఎవరు పోటీలో ఉన్న తాము వెనుకడుగు వేసేది లేదని తేల్చి చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ముల్కనూర్ గ్రామం నుంచి ఓసి క్యాటగిరి నుంచి ఇద్దరు, బీసీ కేటగిరి నుంచి ముగ్గురు, ఎస్సీ క్యాటగిరి నుంచి ఇద్దరు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. వీరిని బుజ్జగించే ప్రయత్నం చేసిన వినకపోవడంతో ఈ పేచీ స్థానిక మంత్రి వద్దకు వెళ్ళింది. ఎవరు పోటీ చేయాలో మీరే తేల్చుకోవాలని, తాను ఎవరిని విరమించుకోమని చెప్పనని ఆయన బదులిచ్చినట్లు తెలిసింది.నేడు నామినేషన్ స్వీకరణ చివరి రోజు కావడంతో గ్రామంలో స్థానిక సమరం మరింత వేడెక్కింది. నామినేషన్ల ఉపసంహరణ వరకు ఎవరెవరు స్థానిక సమరంలో ముందుంటారో.. ఎంతమంది ఉపసంహరించుకుంటారో వేచి చూడాల్సిందే%ౌ

# ఇండియా లోనే తొలి ఆర్థోడాంటిస్ట్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి




**నాగర్‌కర్నూల్, నవంబర్ 29 (నిజాయితి) :** ఆల్ ఇండియా ఆర్థోడాంటిస్ట్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నిన్న సాయంత్రం విశాఖపట్నం రాడిసన్ బ్లూ హెటల్ లో జరిగిన ఆల్ ఇండియా ఆర్థోడాంటిస్ట్ కాన్ఫరెన్స్ కు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఇండియా లోనే తొలి ఆర్థోడాంటిస్ట్ ఎమ్మెల్యే అయిన డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# పబ్బతి ఆంజనేయ స్వామికి పల్లకి సేవ



**ఉప్పునుంతల, నవంబర్ 29 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో ఆంజనేయ మాలధారణ స్వాములు స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం మాల ధరించిన స్వాముల భక్తుల సమక్షంలో ఘనంగా పల్లకి సేవ ఉత్సవం నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తులు శ్రీరామనామస్మరణ చేస్తూ, భజనలు చేస్తూ స్వామివారిని పల్లకిలో ఊరేగించారు. తెల్లవారుజాము నుంచే గుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఆంజనేయ మాల ధరించిన స్వాములు, భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చక్రవర్తి



**తెల్కపల్లి, నవంబర్ 29 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు రెడ్డపాకుల చక్రవర్తి తో పాటు 15 మంది టిఆర్ఎస్ పార్టీ యువకులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువవాలు క ప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన చక్రవర్తి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో చేస్తున్న ప్రజాపాలన. సన్నబియ్యం, మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సిలిండర్ రాయితీ, క్వాలిటీ చీరలు తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు నచ్చడం మూలంగానే కాగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు బహిరంగంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తెలకపల్లి మండలం నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలుస శ్రీరాములు తెలకపల్లి టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మండల మైనారిటీ అధ్యక్షులు జిలాని బాబా భారీగారి బక్కయ్య కుమ్మరి బాలస్వామి ఫరీద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖలలో జరిగే అవినీతి పై పిర్యాదు చేయండీ

**నాగర్‌కర్నూల్ జిల్లా :** జిల్లా "ప్రభుత్వ శాఖల్లో" "లంచావతారుల"పై "అవినీతి నిరోధక అధికారుల" కు (ఏసిబి) "పిర్యాదు" చేసి "అవినీతి అధికారుల సమాచారం" అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అవినీతి "నిరోధక శాఖ" ఆధ్వర్యంలో "టోల్ ఫ్రీ నెంబర్" ప్రకటించారు. ఎవరైనా లంచం అడిగితే..1064 నెంబర్‌కు కాల్ చేయాలని ప్రజలకు తెలియచేస్తున్నాను. ఏసిబి అధికారులు "లంచం అడిగే" ఉద్యోగుల "సమాచారం ఇచ్చిన వ్యక్తుల, సంస్థల" వివరాలు "గోప్యంగా ఉంచుతారు.లంచం అడగటం,ఇవ్వటం, తీసుకోవటం నేరం.1064 టోల్ ఫ్రీ నెంబర్ దీనిపై ప్రజల్లో అవగాహన విస్తృతంగా ప్రచారం జరగాల్సిన అవసరం ఉంది. "ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం మన హక్కు" "లంచం" ఇవ్వకుండా అధికారులను "ప్రశ్నిస్తూ" కంప్లయింట్ చేసినప్పుడు "న్యాయం" జరుగుతుంది. ప్రస్తుతం "తెలంగాణ రాష్ట్రం" లో "అవినీతి నిరోధక శాఖ "సమర్ధవంతంగా" పని చేస్తుంది. ప్రజల0దరూ కూడా "అవినీతి రహిత సమాజం కోసం" తమ వంతు "బాధ్యత "గా ముందుకు రావాలి. అవినీతి ఏ రూపంలో ఉన్నా ఎక్కడ జరుగుతున్నా మీ దృష్టికి వస్తే వెంటనే 1064 నెంబర్‌కు కాల్ చేసి చెప్పవచ్చు. అవసరం అనుకు0టే.. ఏసిబి అధికారులు వారి వివరాలు "గోప్యంగా" ఉంచుతారు.

**వావిలాల రాజశేఖర శర్మ**

